తెలుగు దినపత్రిక

డైలీ రిపోర్ట్

DAILY REPORT

సంపుటి: 1 సంచిక: 90 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ మంగళవారం 5 -11-2024 వెల: 5/రూ -

తెలంగాణ ,ఆంధ్ర
విలేకరులు కావలెను
WANTED REPORTER'S
విలేకరిగా నాకు అవకాశం ఏవరైన ఇస్తే బాగుండు అనుకునేవారికి.ఆ అవకాశం మా డైలీరిపోర్ట్ తెలుగు దినపత్రిక మరియు టీవీ చానల్ మీకు ఇస్తుంది. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లలాకు, బ్యూరో లు, నియోజకవర్గాలు,మండలాల వారీగా కావలెను.
CONTACT US
www.dailyreporttelugu.com
+91 8501919707

రాహుల్ రెండు గంటల పర్యటన

నేడు హైదరాబాద్‌లో 'కులగణన' సదస్సుకు హాజరు

2లో

బీసీ సంఘాల నేతలతో కాంగ్రెస్ అగ్రనేత సంప్రదింపులు

హైదరాబాద్: మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మంగళవారం హైదరాబాద్‌కు రానున్నారు. సుమారు రెండు గంటల పాటు నగరంలో గడపనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన కార్యక్రమంపై ప్రజాసంఘాలు, బీసీ సంఘాల నేతలతో సంప్రదింపులు జరపడంతో పాటు వారి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. మంగళవారం సాయంత్రం 5:30 గంటలకు బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో జరగనున్న సమావేశంలో ఆయన పాల్గొంటారు. టీపీసీసీ వర్గాల సమాచారం ప్రకారం..

మాజీ సర్పంచ్‌లపై దమనకాండ

పెండింగ్ బిల్లులకోసం సర్కార్‌పై మాజీ సర్పంచ్‌ల పోరుబాట

- అడుగడుగునా అడ్డుకున్న ప్రభుత్వం.. ఎక్కడికక్కడ అరెస్టులు
- చలో హైదరాబాద్‌కు వెళ్లకుండా అడ్డగింత.. తీవ్ర నిర్బంధం
- సీఎం ఇంటి ముట్టడికి బయల్దేరిన జేఏసీ నాయకుల అరెస్ట్
- ఆందోళనకు అండగా నిలిచిన హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేతలు
- మాజీ సర్పంచ్‌లతో కలిసి పోలీస్‌స్టేషన్‌లోనే బైఠాయింపు
- పెండింగ్ బిల్లులడిగితే టెర్రరిస్టుల్లా చూస్తారా?.. హరీశ్ ఫైర్

పెండింగ్ బిల్లుల కోసం పోరుబాట పట్టిన మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులపై ప్రభుత్వం కక్షగట్టింది. శాంతియుత నిరసనలకు సిద్ధమైన వారిని ఎక్కడికక్కడ నిర్బంధించింది. సోమవారం తెలవారుజాము నుంచే రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల నిర్బంధకాండ మొదలైంది. ప్రధానంగా బీఆర్ఎస్‌కు చెందిన చాలా మంది మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులను నిద్ర లేవకముందే

- మిగతా 2వ పేజీలో

ఉత్తరాఖండ్‌లో ఘోరం

200 మీటర్ల లోయలో పడిన బస్సు

36 మంది దుర్మరణం.. నలుగురు విషమం

24 మందికి గాయాలు.. హెలికాప్టర్‌లో ఆస్పత్రికి

అధిక భారం వల్లే ప్రమాదం: పోలీసులు

2లో

'గ్రీన్‌చానల్'లో ఇందిరమ్మ ఇళ్లు

ఎటువంటి అడ్డంకుల్లేకుండా లబ్ధిదారులకు నిధుల జమ

నాలుగేళ్లలో 20 లక్షల మంది పేదలకు ఇళ్లు నిర్మిస్తాం

తొలి దశలో రేషన్‌కార్డు లేకున్నా అర్హులకు మంజూరు

రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

బంగ్లా చొరబాటుదారులకు జేఎంఎం, కాంగ్రెస్ మద్దతు

బంగ్లా చొరబాటుదారులకు జేఎంఎం, కాంగ్రెస్ మద్దతు

ఓట్ల కోసం ఝార?ండ్ వ్యాప్తంగా వారికి నివాసం కల్పిస్తున్నారు

ఇలాగైతే ఆదివాసీలు తగ్గిపోతారు

ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఫైర్

2లో

గర్వా, నవంబరు 4: ఝార?ండ్‌లోని హేమంత్ సోరెన్ ప్రభుత్వం రాష్ట్రమంతటా బంగ్లాదేశ్ చొరబాటుదారులకు నివాసం కల్పిస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. వారికి పాలక కూటమి జేఎంఎం-కాంగ్రెస-ఆర్‌జేడీ పార్టీలు అండగా ఉన్నాయన్నారు.

తప్పు చేస్తే వదలొద్దు

కులం, మతం, ప్రాంతం చూడొద్దు.. రాష్ట్రాభివృద్ధికి శాంతి భద్రతలు కీలకం

2లో

- హోం మంత్రి అనిత కూడా బాధ్యత తీసుకోవాలి
- వైసీపీ హయాంలో నియంత్రణ లేకుండా వదిలేశారు
- ఇప్పుడు ధర్మబద్ధంగా పని చేయాలంటున్నా మీనమేషాలు
- క్రిమినల్స్‌ను వెనకేసుకొచ్చేలా కొందరు ఐపీఎసల తీరు
- నేను 'హోం' తీసుకుని ఉంటే పరిస్థితులు ఇలా ఉండవు!
- చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడే వాళ్లు నీచులు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టీకరణ

2లో

ఆదాయం పెంపుపై దృష్టి పెట్టండి

గృహ నిర్మాణ, పురపాలక శాఖల ద్వారా ప్లాట్లు, ఫ్లాట్ల బహిరంగ వేలం ప్రారంభించండి

రీసోర్స్ మొబిలైజేషన్ సబ్‌కమిటీ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు

జాయింట్ వెంచర్ల న్యాయ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు

హైదరాబాద్: సామాన్య ప్రజలపై ఎలాంటి భారం పడకుండా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే మార్గాలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరగాలి

సీఎం రేవంత్ ఆదేశం

ప్రత్యేకాధికారులకు ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ బాధ్యతలు

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, రైతుల ఇబ్బందులపై సమీక్ష

హైదరాబాద్: రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ రైతులకు ఇబ్బందులు ఎదురవకుండా సాఫీగా జరిగేలా అధికార యంత్రాంగం కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో ప్రాధాన్యతాంశంగా ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని పర్యవేక్షించే బాధ్యతను తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో జరుగుతున్న జాప్యం, రైతులు ఇబ్బందులు ఎదుర్కోవడంపై సీఎం సోమవారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన వార్తా కథనాలపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం. కాగా ఉమ్మడి జిల్లాలకు గతంలో నియమించిన ప్రత్యేకాధికారులకు రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ బాధ్యతలను ముఖ్యమంత్రి అప్పగించారు. రైతులు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

WELLNESS HOSPITALS
వెల్‌నెస్ హాస్పిటల్స్
ADVANCED SUPER SPECIALITY HOSPITALS
THE RARE ART OF PERSONALIZED PATIENT CARE

సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

సంగారెడ్డి, నవంబర్04 (డైలీ రిపోర్ట్): మార్కెటింగ్ మేనేజర్ శివరామకృష్ణ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్ లో పోతిరెడ్డి పల్లి చౌరస్తా సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంప్ నిర్వహించాడం జరిగింది ఈ యొక్క క్యాంప్ లో సుమారు 250 మంది పైగా పాల్గొన స్టూడెంట్స్ మరియు టీచర్లు నాన్ టీచింగ్ వివిధ స్కూల్ సిబ్బందికి రోగులకు ఈసీజీ , షుగర్ , బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించిడం జరిగింది వెల్నెస్ హాస్పిటల్ అన్ని సౌకర్యాలతో కలిగి ఉంది ప్రతి పేదవాడు వైద్యం చేయుచుకునే విదంగా ఉంటుంది.. రోగులకు అవసరమైన ట్రీట్మెంట్ అధిస్తాము... ఈ కార్యక్రమంలో డాక్టర్స్ డా అమ్రీన్ , స్కూల్ ప్రిన్సిపాల్ మల్లేశం , అకడమిక్ డీన్ మహేష్ ,ప్రైమరీ ఇంచార్జి జ్యోతి , అనూష, హాస్పిటల్ సిబ్బంది కవిత , సంకజ్ , బాపులు , ధర్మ , ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు

ఉత్తరాఖండ్‌లో ఘోరం

(మొదటి పేజీ తరువాయి)

మర్చులా (ఉత్తరాఖండ్), నవంబరు 4: ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. 60 మందితో ప్రయాణిస్తున్న ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి 200 మీటర్ల లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 36 మంది దుర్మరణం పాలవగా.. మిగిలిన వారంతా తీవ్రంగా గాయపడ్డారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో చిన్నారులు, మహిళలు ఉన్నారు. ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో సోమవారం ఉదయం 8 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గర్వాల్ ప్రాంతంలోని పౌరి నుంచి ఆదివారం రాత్రి ఈ బస్సు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుమావున్‌లోని రామ్‌నగర్‌కు బయల్దేరింది. మరో 35 కి.మీ. ప్రయాణిస్తే గమ్యం చేరుకుంటుందనగా.. అల్మోరాలోని మర్చులా ప్రాంతంలో అదుపుతప్పి 200 మీటర్ల లోయలో పడిపోయింది. దీంతో ప్రయాణికులను బయటకు తీసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఈ బస్సు సీటింగ్ సామర్థ్యం 43 మందే. కానీ.. ప్రమాద సమయంలో దీనిలో 60 మంది ఉన్నారు. ఓవర్‌లోడ్ కారణంగానే బస్సు అదుపుతప్పి లోయలో పడి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. క్షతగాత్రులను రామ్‌నగర్‌లోని ఆస్పత్రికి తలరించారు. తీవ్రంగా గాయపడిన నలుగురిలో ముగ్గురిని హెలికాప్టర్ ద్వారా రిషికేశ్‌లోని ఎయిమ్స్‌కు తరలించగా.. ఒకరిని హల్ద్వానీలోని సుశీలా తివారీ ఆస్పత్రికి పంపినట్టు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో మృతులు, క్షతగాత్రులను గుర్తించాల్సి ఉందని పేర్కొన్నారు.

ఆర్థిక సాయం ప్రకటించిన ప్రధాని మోదీ

ఈ ప్రమాద వార్త తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ.. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించారు. ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.4 లక్షలు, గాయపడిన వారికి రూ.1 లక్ష చొప్పున అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించారు. ఈ బస్సులో ఉన్నవారిలో ఎక్కువ మంది దీపావళికి స్వగ్రామాలకు చేరుకుని.. సెలవులు ముగియగానే తిరిగి విధుల్లో చేరేందుకు ఆదివారం రాత్రి బస్సు ఎక్కారు.

ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపట్టాలని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించాలని సూచించారు. ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 1న ప్రతి ఉమ్మడి జిల్లాకో ఐఏఎస్‌ను ప్రత్యేక అధికారిగా నియమించిన విషయం తెలిసిందే.

రాహుల్ రెండు గంటల పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం 4:45కు ప్రత్యేక విమానంలో మహారాష్ట్ర నుంచి రాహుల్ బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడినుంచి నేరుగా బోయిన్‌పల్లి సమావేశానికి వెళ్తా రు. దాదాపు 200 మంది ప్రజాసంఘాలు, బీసీ సంఘాల నేతలు, మరో 200 మంది కాంగ్రెస్ నాయకులతో జరిగే సదస్సులో పాల్గొంటారు.

‘గ్రీన్‌చానల్’లో ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం: రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ఇందిరమ్మ ఇళ్లు కట్టుకొనే వారికి ఆర్థిక సమస్యలు రాకుండా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తమ ప్రభుత్వం గ్రీన్‌చానల్ రూపొందించిందని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఖమ్మంలోని దానవాయిగూడెంలో పొంగులేటి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ విభాగాలు, శాఖల మధ్య సాంకేతిక అడ్డంకులు లేదా ఆర్థికపరమైన చిక్కులు తలెత్తకుండా గ్రీన్ చానల్ విధానం ద్వారా లబ్ధిదారులకు నిధులు చెల్లిస్తామన్నారు. పునాదుల సమయాన రూ. లక్ష, లింటెల్ లెవల్ పూర్తి కాగానే రూ. 1.20 లక్షలు, స్లాబ్ వేశాక రూ. 1.75 లక్షలు, గృహప్రవేశంకన్నా ముందు లేదా ఆ తర్వాత మిగిలిన సొమ్ము చెల్లిస్తామని చెప్పారు. ఇదంతా గ్రీన్‌చానల్ విధానంలో ఆటంకాలు లేకుండా పూర్తవుతుందన్నారు. తొలిదశలో రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించామని.. త్వరలో రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ మొదలుకానుండగా రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు పొందేందుకు అర్హులవుతారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు అంటేనే కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని పొంగులేటి తెలిపారు. నాటి ఉమ్మడి ఏపీ పరిధిలోకి వచ్చే నేటి తెలంగాణలో 19.56 లక్షల ఇళ్లను దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి కేటాయించారని గుర్తు చేశారు. ఇప్పుడు తహసీల్దార్ లేదా ఎంపీడీఓ గుర్తించాక కలెక్టర్ ద్వారా ఇన్‌చార్జి మంత్రి ఆమోదిస్తారని తెలిపా రు. మహిళల పేరుతో 400 చదరపు అడుగుల్లో ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాబోయే 2, 3 రోజుల్లోనే గ్రామసభల ద్వారా అర్హులను గుర్తిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో సాంకేతికత కోసం యాప్ రూపొందించామని, లబ్ధిదారులను ఇళ్ల వద్దకు తీసుకెళ్లి వివరాలు అప్‌లోడ్ చేయడం వల్ల ఎప్పటికప్పుడు పురోగతి తెలుస్తుందన్నారు. భేషజాలకు పోకుండా కేంద్ర ప్రభుత్వ సాయం కూడా తీసుకొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ సొంతూరు చింతమడకతో సహా గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ దశల్లో నిలిచిపోయిన సుమారు 63 వేల డబుల్ బెడ్రూం ఇళ్లను కూడా నిర్మించి పేదలకు ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు పొంగులేటి వివరించారు.

మాజీ సర్పంచ్‌లపై దమనకాండ

(మొదటి పేజీ తరువాయి)

అదుపులోకి తీసుకున్నారు. పొలానికి వెళ్లిన వారిని, మార్నింగ్ వాక్‌కు వెళ్లిన వారిని జీపుల్లో ఎత్తుకొచ్చి ఠాణాల్లో కూర్చోబెట్టారు. లుంగీలు, నైట్ ప్యాంట్‌ల మీద ఉన్నారని కూడా చూడకుండా అక్రమంగా నిర్బంధించారు. బహిర్భూమికి వెళ్లనీయకుండా, మార్నింగ్ వాకింగ్ చేస్తుంటే అడ్డు తగిలి మరీ అదుపులోకి తీసుకున్నారు. చాలా మందిని పోలీస్ స్టేషన్‌లకు తరలించగా మరికొంత మందిని గృహ నిర్భంధంలో ఉంచారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో 130 మంది మాజీ సర్పంచులను పోలీసులు బలవంతంగా తీసుకెళ్లి పోలీసు స్టేషన్లలో నిర్బంధించారు. మాజీ సర్పంచుల అరెస్టులతో హైదరాబాద్ మహానగరం ఆందోళనకరంగా మారింది.తెలంగాణ సర్పంచుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చలో హైదరాబాద్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచులు నగరానికి చేరుకున్నారు. చలో హైదరాబాద్‌కు పిలుపునిస్తే బంజారాహిల్స్‌లో బస చేసిన తెలంగాణ సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులను ముందస్తు సమాచారంతో అరెస్ట్ చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఖర్చుచేసిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటి ముట్టడికోసం వచ్చిన తెలంగాణ సర్పంచుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలను బంజారాహిల్స్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచుల అరెస్టును మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. హైదరాబాద్‌లోని తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో ఉన్న మాజీ సర్పంచులను కౌన్సిల్ ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నేతలతో కలిసి పరామర్శించారు. మాజీ సర్పంచులకు భరోసానిస్తూ మాజీ మంత్రి హరీశ్‌రావుతోపాటు, పలువురు బీఆర్ఎస్ ముఖ్యనేతలు తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లోనే బైఠాయించి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు యాదయ్యగౌడ్ మాట్లాడుతూ.. 2019నుంచి 2024 దాకా తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలను అద్భుతమైన రీతిలో తీర్చిదిద్దేందుకు సర్పంచులు కష్టపడ్డారని అన్నారు. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడిచినా ఇప్పటికీ పెండింగ్ బిల్లులు రాకపోవడంతో అనేక మంది సర్పంచులు ఆర్థిక సమస్యల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలి పారు. కాగా సీఎం ఇంటిముట్టడికి బయలుదేరిన సర్పంచులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీమంత్రి హరీశ్‌రావు మండిపాటుకంటోన్మెంట్, నవంబర్ 4: రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లను అరెస్టులు చేసి నిర్బంధించడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఆదాయం పెంపుపై దృష్టి పెట్టండి

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరుల సమీకరణకు ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్‌కమిటీ సోమవారం సచివాలయంలో భేటీ కాగా, సబ్‌కమిటీ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులతోపాటు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణశాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టిన జాయింట్ వెంచర్లపై చర్చ జరిగింది. ఈ వెంచర్ల కోసం జరిగిన ఒప్పందాలను అమలు చేయకుండా కొందరు వ్యక్తులు కోర్టులకు వెళ్లి న్యాయ వివాదాలు సృష్టిస్తున్నారని అధికారులు సబ్‌కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఈ వివాదాల పరిష్కారానికి ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి కె.రామకృష్ణారావు చైర్మన్‌గా పురపాలక, గృహ నిర్మాణ, న్యాయ శాఖ కార్యదర్శులతో కమిటీ ఏర్పాటు చేయాలని, ఈ కమిటీ సమావేశమై వారం రోజుల్లోగా సమస్యలను పరిష్కరించేలా ప్రణాళికలు రూపొందించాలని సబ్‌కమిటీ సూచించింది.

మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్లాట్ల బహిరంగ వేలం ప్రక్రియను కొనసాగించాలని, ముందుగా కొంత భాగంలోని భూములను వేలం వేసి రాష్ట్ర ప్రభుత్వానికి గరిష్ట ఆదాయం సమకూరేలా ముందుకెళ్లాలని సూచించింది. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ఫ్లాట్ల అమ్మకాల స్థితిగతులను సమీక్షించిన సబ్‌కమిటీ ఈ ఫ్లాట్ల అమ్మకాల ప్రక్రియకు ప్రణాళిక రూపొందించాలని కోరింది. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను మినిట్స్ రూపంలో నమోదు చేయాలని, మరో వారంలో జరిగే సమావేశానికి యాక్షన్ టేకెన్ రిపోర్టుతో హాజరుకావాలని అధికారులను భట్టి ఆదేశించారు.

ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ మందకొడిగా సాగుతుండడంపై సబ్‌కమిటీ అధికారులను ప్రశ్నించింది. అయితే, న్యాయ పరమైన ఇబ్బందులు రాకుండా జాగ్రత్తగా చేపడుతున్నందునే కొంత ఆలస్యం జరుగుతోందని అధికారులు సబ్‌కమిటీకి వివరించారు.

జీరో కాలుష్యం ఉండాలి

కాలుష్య సమస్య కారణంగా తాము ఓఆర్‌ఆర్ బయటకు వెళ్లేందుకు కూడా ముందుకొస్తున్నట్టు పరిశ్రమల నిర్వాహకులు సబ్ కమిటీకి స్పష్టం చేసిన నేపథ్యంలో వారి విజ్ఞప్తులను పరిశీలించి ఓఆర్‌ఆర్ బయట పరిశ్రమలను ప్రోత్సహించాలని, హైదరాబాద్‌నగరంలో జీరో కాలుష్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల అధికారులను సబ్‌కమిటీ ఆదేశించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో 5 ఎకరాల విస్తీర్ణంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా ఇండస్ట్రియల్ పార్కులు నిర్మించాలని, తద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి, ఆర్థిక చేయూత లభిస్తుందని సబ్‌కమిటీ సూచించింది. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, పురపాలక, రెవెన్యూ, ఐటీ, ఆర్థిక శాఖల ముఖ్య కార్యదర్శులు దానకిశోర్, నవీన్ మిత్తల్, జయేశ్‌రంజన్, సందీప్‌కుమార్ సుల్తానియా, హౌసింగ్ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాశ్, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు సి.నారాయణరెడ్డి, క్రాంతి పాల్గొన్నారు.

తప్పు చేస్తే వదలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

కాకినాడ,: “పోలీసులు అలసత్వం వీడడం లేదు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బలంగా ఉండాలి. గతంలో పూర్తిగా నియంత్రణ లేకుండా వదిలేశారు. ఇప్పుడు... ధర్మబద్ధంగా చేయాలంటున్నా పోలీసులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. ఎందుకో అర్థం కావడంలేదు! కొందరు ఐపీఎసలు క్రిమినల్స్‌ను వెనకేసుకొచ్చేలా వ్యవహరిస్తున్నారు. ధైర్యం లేని వారు పోలీసులుగా ఉండడం ఎందుకు?” అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మండిపడ్డారు. గత ఐదేళ్లు పోలీసు శాఖను ఆవరించిన అలసత్వం ఫలితంగానే ఇప్పుడు నేరాలు జరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. ‘ఒకటి రెండు రేప్‌లు జరిగితే ఏమవుతుంది’ అని అప్పట్లో వ్యాఖ్యానించారని... దాని ఫలితంగానే నేరగాళ్లు రెచ్చిపోతున్నారని పేర్కొన్నారు. తాను హోం శాఖను తీసుకుని ఉంటే పరిస్థితి వేరేగా ఉండేదని హెచ్చరించారు. “మమ్మల్ని విమర్శించే వారికి చెబుతున్నా! నేను హోంశాఖ బాధ్యతలు తీసుకోవాల్సి వస్తుంది...” అని హెచ్చరించారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలులో సోమవారం దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ సమావేశంలో పవన్ పాల్గొన్నారు. “వైసీపీ నాయకులారా... మీరు గీత దాటితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తున్నా. అధికారులు చెప్పిందల్లా వినడం అయిపోయింది. ఇక చేతల్లోనే చూపించే సమయం వచ్చింది. ఎవరు ఏ ప్రయత్నం చేసినా కూటమి ఐక్యంగా ఉంది” అని స్పష్టం చేశారు. ముఖ్యాంశాలు పవన్ మాటల్లోనే... మూడేళ్లు, అయిదేళ్లు వయసున్న చిన్నారులు, పసికందులపై రేప్ చేసేవారు అత్యంత నీచులు. ఇప్పుడు మనం చూస్తున్న ఈ సంఘటనలన్నీ గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చినవే. అప్పట్లో చంద్రబాబు సతీమణిని అసెంబ్లీలో దూషించారు. మా అధినేత ఆదేశిస్తే పవన్‌ను చంపేస్తామన్నారు. ఇంట్లో ఆడబిడ్డలను మానభంగం చేస్తామని హెచ్చరించారు. ఫేక్ ఫొటోలు సృష్టించారు. వాటిని నాకే పంపించారు. 30వేల మంది మహిళలు అదృశ్యమైతే గత సీఎం ఒక్క మాట మాట్లాడలేదు. అప్పటి విపక్ష నేతను చంపేస్తామని బెదిరించిన వారిని గత ప్రభుత్వం వదిలేసింది. సోషల్ మీడియాలో ఎన్ని పోస్టులు పెట్టినా అప్పటి డీజీపీ సహా పోలీసు అధికారులు ఎవరూ స్పందించలేదు. గత ప్రభుత్వంలో నన్ను అరెస్టు చేయడానికి వచ్చిన పోలీస్ అధికారులు... ఇప్పుడు క్రూరంగా మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారు? హోం మినిస్టర్ అనిత కూడా బాధ్యత వహించాలి. నేను అటవీ, పర్యావరణ శాఖ మంత్రిని. హోంశాఖ తీసుకుంటే పరిస్థితులు వేరేలా ఉంటాయి.

కుటుంబ పెద్ద కోల్పోయిన లోటు ఎప్పటికీ తీరనిది: జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్

హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి పార్తివదేహానికి పుష్పగుచాలతో నివాళులర్పించిన జిల్లా ఎస్పీ.

ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ది త్వరగా అందడానికి కృషి చేస్తానని హామీ.

జిల్లా పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా సహాయ సహకారాల అందిస్తుంది.. బాధిత కుటుంబాన్ని పరామర్శ

తక్షణ సహాయం కింద కుటుంబ సభ్యులకు రూ 20,000/- అందజేత.

ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో : హెడ్ కానిస్టేబుల్ వూకంటి రమణారెడ్డి బోథ్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణంగా గత కొన్ని రోజులుగా బాధపడుతూ ఆదివారం ఉదయం స్వగ్రామమైన మవాల మండలం వాగాపూర్ నందు స్పృహ తప్పి పడిపోవడం జరిగింది తక్షణమే కుటుంబ సభ్యులు రిమ్స్ ఆసుపత్రికి తరలించిన అప్పటికే రమణారెడ్డి స్వర్గస్తులైన విషయం కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ ఈరోజు ఉదయం స్వగ్రామమైన వాఘాపూర్ నందు జరిగే అంతఃక్రియలలో పాల్గొని పార్థివ దేహానికి పుష్పగుచ్చాలతో నివాళులర్పించి, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబంలో పెద్ద దిక్కున కోల్పోయిన లోటు ఎప్పటికీ తీరనిదని, జిల్లా పోలీసు యంత్రాంగం మెల్లమెల్లల అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగా వచ్చే లబ్ది త్వరగా చేకూర్చి విధంగా కృషి చేస్తానని తెలిపారు. కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం కింద అంతక్రియల ఖర్చుల నిమిత్తం రూ 20,000/- లను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఊకంటి రమణారెడ్డి 1990 సంవత్సరానికి సంబంధించిన కానిస్టేబుల్, విధి నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది ప్రస్తుతం బోథ్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్నారు. రమణారెడ్డికి భార్య గృహిణి, పిల్లలు కూతురు వివాహిత, కుమారుడు విద్యాభ్యాసం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ రమేష్, ఎస్సైలు ప్రవీణ్, అప్పారావు, అశోక్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్, బోథ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏడాదిలో ఎన్ని హామీలు అమలు చేయగలిగారు!?

ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464

ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్టర్ బ్యూరో: మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే చేసిన కామెంట్లు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని.. అమలు చేయగలిగే హామీలు, గ్యారంటీలు మాత్రమే ఇవ్వాలని, ప్రణాళిక లేని హామీలు బడ్జెట్ పై భారం వేయడమే కాకుండా, పార్టీ విశ్వసనీయతను దెబ్బతీస్తాయని చెప్పడంపై ప్రధాని మోడీ రియాక్ట్ అయ్యారు. కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని, ఆ పార్టీ ఎన్నికల్లో ఇచ్చే హామీలన్నీ ఆచరణ సాధ్యం కానివేనని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దీనికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. బీజేపీ కంటే కాంగ్రెస్ ఎంతో బెటర్ అని, మెల్లమెల్లగా గ్యారంటీలు, హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. అయితే రాష్ట్రంలో 2023 డిసెంబర్ ఏడో తేదీన కాంగ్రెస్ సర్కారు కొలువుదీరింది. మరో నెల రోజుల్లో ఈ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకోనుంది. వారం రోజుల పాటు వేడుకలు నిర్వహించేందుకు సైతం కసరత్తు చేస్తున్నది. ఈ నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, ఏడాదిలో అమలైన వాటిని పరిశీలిస్తే.. చెప్పిన వాటిలో పూర్తి చేసినవి చాలా కొన్ని మాత్రమేననే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

ఆరు గ్యారంటీల్లో అమలైనవెన్ని?

కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి 'ఆరు గ్యారంటీలు' కీలక పాత్ర పోషించాయి. అయితే ఈ ఆరు గ్యారంటీల్లో గృహజ్యోతి ఒక్కటే పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయగలిగింది. ఈ స్కీమ్ కింద అర్హులకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నది. మహాలక్ష్మి గ్యారంటీ కింద మహిళలకు మూడు హామీలు ఇవ్వగా.. ఒక్క ఫ్రీ బస్ జర్నీని మాత్రమే పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నది. రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నా.. అది అర్హులైన ప్రతి కుటుంబానికి అందడం లేదనే విమర్శలున్నాయి. మహిళలకు ఇస్తాన్న రూ. 2500 ఆర్థిక సాయం హామీ అసలు ప్రస్తావనలోనే లేకుండాపోయింది. రైతుభరోసా గ్యారంటీ కింద ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదు. ధాన్యానికి రూ. 500 బోనస్ ప్రకటనలకే పరిమితమైంది. రైతుబంధు పేరు మార్చి రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇస్తామని చెప్పి... ఉన్న రైతు బంధును ఎగ్గొట్టేశారని రైతులు వాపోతున్నారు. తమకు ఇస్తామన్న రూ. 12వేల కోసం రైతుకూలీలు ఎదురుచూస్తూనే ఉన్నారు. యువ వికాసం గ్యారంటీ కింద విద్యా భరోసా కింద విద్యార్థులకు రూ. 5 లక్షలు, ప్రతి మండలానికి తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ హామీని పూర్తిస్థాయిలో మరిచిపోయినట్టు కనిపిస్తున్నారు. ప్రభుత్వం ఏడాది పూర్తి కావస్తున్నా ఇందిరమ్మ ఇండ్ల గ్యారంటీ ఇంకా సమావేశాల్లో చర్చల దశలోనే ఉన్నది. చేయూత గ్యారంటీ కింద రెండు హామీలు ఇవ్వగా, ఇందులో ఆరోగ్య శ్రీ కింద ఇన్సూరెన్స్ ను రూ. 10 లక్షలకు పెంచారు. వృద్ధులు, వికలాంగులు, ఇతర వర్గాలకు ఇస్తున్న పింఛన్లను రూ. 4వేలకు పెంచుతామన్న హామీని పూర్తిస్థాయిలో మరిచిపోయినట్టు కనిపిస్తున్నారు.

డిక్లరేషన్ల హామీలూ అలాగే..

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలే కాకుండా వివిధ డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ వందలాది హామీ ఇచ్చింది. వీటిలో అమలు చేసినవి వేళ్లలో లెక్కపెట్టొచ్చు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేస్తామని కాంగ్రెస్ చెప్పింది. అయితే ఈ అంశం సమావేశాలకే పరిమితమైంది. ఇంకా ప్రాసెస్ స్టార్ట్ కాలేదు. ఏకకాలంలో రైతు రుణమాఫీని అమలు చేశామని చెబుతున్నా అనేక విమర్శలు వచ్చాయి. టెక్నికల్ సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతున్నా.. ఇంకా రుణమాఫీ కోసం లక్షలాది మంది రైతులు ఎదురుచూస్తున్నారు. నిరుద్యోగ యువతకు రూ. 4వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామని 'యూత్ డిక్లరేషన్'లో హామీ ఇచ్చినా... అలాంటిదేమీ చెప్పలేదని ఇప్పుడు కాంగ్రెస్ నేతలు మాట మార్చేశారు. అమరవీరుల కుటుంబాలకు రూ. 25వేల గౌరవ పెన్షన్, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం హామీలు అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తే లేకుండాపోయాయి. ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువ మహిళా సాధికారత పేరుతో చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లను అందజేస్తామని కాంగ్రెస్ చెప్పింది. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తామని 'ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్'లో పేర్కొన్నది. కల్యాణలక్ష్మి కింద రూ. లక్ష నగదుతోపాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చింది. ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల నియామకానికి ప్రత్యేక డీఎస్సీ, విద్యార్థులకు ఫ్రీ వైఫై సౌకర్యం, రూ. 3లక్షల వరకు వడ్డీ లేని పంట రుణాలు, అంగన్ వాడీ టీచర్ల వేతనం రూ. 18వేలకు పెంపు, రవాణా వాహనాలకు సింగిల్ పర్మిట్ విధానం.. ఇలాంటి హామీల అమలుపై కనీసం ఎలాంటి చర్చా జరగడం లేదు.

మెదక్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్

మెదక్, నవంబర్04 (డైలీ రిపోర్ట్): ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అదనపు కలెక్టర్ రా బదిలీలలో భాగంగా మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మెంచు నగేష్ సోమవారం రోజున మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల మనలను పొందేలా పాలన అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదనపు కలెక్టర్కు సూచించారు.

యువతిపై ప్రేమోన్మాది దాడి

కత్తితో చేయికోసి పరార్... మెదక్ పట్టణంలో ఘటన

మెదక్ , (డైలీ రిపోర్ట్) , నవంబర్ : 03: మెదక్ జిల్లా కేంద్రంలో దారుణం జరిగింది. ఓ ప్రేమోన్మాది యువతిపై దాడి చేశాడు. కత్తితో చేయి కోసి పరార్ అయ్యాడు. మెదక్ మున్సిపాలిటీ పరిధి అవుసులపల్లికి చెందిన దేవగుప్తల దివ్య కృపమెదక్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఓపెన్ డిగ్రీ బీఏ ఫస్ట్ ఇయర్ సెకండ్ సెమిస్టరు పరీక్షలు రాస్తోంది. సోమవారం చివరి పరీక్షకు హాజరయ్యేందుకు దివ్య కృప ఉదయం 8:40 ప్రాంతంలో కాలేజీకి వచ్చింది. అదే సమయంలో అక్కడికి వచ్చిన చేతన్ అలియాస్ కిరణ్ అనే యువకుడు కాలేజీ గేట్ ముందు దివ్య కృపతో వాగ్వాదానికి దిగాడు... కోపంతో ఆమె చేతిలో నుంచి సెల్ ఫోన్ గుంజుకొని నేలకేసి కొట్టాడు. ఆ తరువాత తన వెంట తెచ్చుకున్న కత్తితో దివ్య కృప చేయిని కోసి అక్కడి నుంచి పరార్ అయ్యాడు. తీవ్రంగా గాయపడి రక్త స్రావం అవుతున్న దివ్యను స్థానికులు ఆటోలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం డాక్టర్ మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ రిఫర్ చేశారు. దివ్య కృప మీద దాడి చేసిన చేతన్ అలియాస్ కిరణ్ ది బెంగుళూరు అని తెలిసింది. టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఏఎస్ఐ రుక్సానా ఆసుపత్రి చేరుకుని బాధితురాలు దివ్య కృపతో మాట్లాడి జరిగిన సంఘటన వివరాలు సేకరించారు.

కులగణన సమావేశంలో పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

శంకర్‌పల్లి: నవంబర్ 04:(డైలీ రిపోర్ట్): సచివాలయంలో సోమవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు ఛాంబర్ లో కులగణన సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పకడ్బందీగా కులగణన చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పాల్గొన్నారు.

బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక సోమవారం భక్తజన సందోహం

శంకర్‌పల్లి: నవంబర్ 04: (డైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి మండలంలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దపు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి కార్తీకమాసం మొదటి సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. స్వామి వారిని దర్శించుకుని, అభిషేకాలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దర్శనానికే దాదాపు 2 గంటల సమయం పడుతుందని భక్తులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణలో భజన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ ను బలోపేతం చేయండి - మంత్రి కొండా సురేఖ

మంత్రిని కలిసిన పార్టీ సీనియర్ నేత జి. శ్రీనివాస్

సిద్ధిపేట , (డైలీ రిపోర్ట్) , నవంబర్ 03 : సిద్ధిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పార్టీ కోసం పని చేస్తేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. సోమవారం నాడు హైదారాబాద్ లో మంత్రిని కలిసిన జి. శ్రీనివాస్ పద్మశాలీల సమస్యల పై వినతి పత్రం అందించారు. పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి , ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతున్న తీరు పై మంత్రి సురేఖ ఆరా తీశారు. రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని ఆమె సుంచించారు. కాంగ్రెస్ పార్టీలోని నాయకులు , కార్యకర్తలు కుటుంబ సభ్యుల్లాగా కలిసి పనిచేయాలని కోరారు. ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తుస్తుందని వివరించారు. సిద్ధిపేటలో కాంగ్రెస్ పటిష్టత కోసం జి. శ్రీనివాస్ సేవలను వినియోగించుకుంటామన్నారు. పద్మశాలీల సమస్యలను పరిష్కరించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు సురేఖ వెల్లడించారు. పేద , వెనుకబడిన వర్గాల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

అరిగపూడి పూర్ణచంద్రరావు ఫౌండేషన్
సేవాసార్వభౌముడు, కలియుగ దానకర్ణుడు
లయన్ డా. ఎ. విజయ్‌కుమార్
జన్మదిన వేడుకల సందర్భంగా

దేవులపల్లి రమేశ్ కు జాతీయ సాహిత్య పురస్కారం

సిద్దిపేట:(డైలీ రిపోర్ట్)నంగునూర్, నవంబర్ 04: హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అరిగపూడి పూర్ణ చంద్రరావు ఫౌండేషన్, ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించిన వారికి లయన్,ఏ కృష్ణ కుమారి,స్మారక జాతీయ పురస్కారాలు అందజేశారు.సాహిత్య సేవలు అందించినందుకు గాను నంగునూర్ కు చెందిన దేవులపల్లి రమేశ్, ఎంజేపీ గురుకుల పాఠశాల,తెలుగు అతిధి ఉపాధ్యాయుడికి సాహిత్య సేవ పురస్కారం వరించింది. ఈ మేరకు ముఖ్య అతిధులు,హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి,జస్టిస్ రజిని, జస్టిస్ చంద్రకుమార్,నిర్మాత కంఠంనేని రవి శంకర్,డా. బిక్కి కృష్ణ,డా విజయ్ కుమార్, చేతులు మీదుగా పురస్కారం అందుకున్నారు.అనంతరం రమేశ్, మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో సాహిత్య పురస్కారం రావడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రచయిత్రి డా.రాధ కుసుమ,డా. జెల్ది విద్యాధర్,నాళేశ్వరం శంకరం,రామ కోటేశ్వరరావు, రవీంద్ర బాబు, ప్రముఖ టీవి యాంకర్ లు పత్రిక ఎడిటర్ లు జర్నలిస్ట్ లు కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం భూమి కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోని. ఆలయ భూమిని కాపాడాలని చేర్యాల గ్రామస్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా వాణి లో ఫిర్యాదు

సంగారెడ్డి :(డైలీ రిపోర్ట్) నవంబర్ 4 : సంగారెడ్డి జిల్లా కంది మండలం చేర్యాల గ్రామంలో సర్వే నెంబర్ 440 లో 19 గుంటలు, సర్వే నెంబర్ 441 లో 7 గుంటల భూమిని రికార్డుల ప్రకారం కలదు ఇట్టి భూమి లో ఉన్న మహాదేవుని శివాలయం లో గత కొన్ని దశబ్దాలుగా గ్రామస్తులు పూజలు ఇతర భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆలయం భూమికి అనుకోని ఉన్న పట్టా భూమిలో గత కొన్ని సంవత్సరాల క్రితం వెంచర్ చెసిన ప్రైవేట్ వ్యక్తులు ఇటీవల కాలంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఆలయం భూమిని చదును చెసి నిర్మాణాలు చేస్తున్నారని వారికీ గ్రామ ములో కొంతమంది రాజకీయ నాయకుల సహకారం, పంచాయతీ సిబ్బంది సహకారం ఉందని. అట్టి విషయం పై గతంలో కంది మండలం తహసీల్దార్ కి ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్థులు కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ స్పందించి చేర్యాల గ్రామంలో ఉన్న ఆలయం భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలు తొలగించి ఆలయం భూమి కబ్జా చేస్తున్న వారి పై చర్యలు తీసుకోని భవిష్యత్తు లో ఆలయ భూములు ఆక్రమణ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు %జీ%. అమృతప్ప %ు%. సాయికుమార్ %ష్ట్ర%. మల్లేశం %ు%. రాములు. %దీ%. విష్ణుతో పాటు ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 6 న తుక్కుగూడ జరిగె ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగ ధర్మ యుద్ధ మహాసభ విజయవంతం చేయండి

MRPS శంకర్ పల్లి మండల అద్యక్షులు:బండ్లగూడెం శ్రీనివాస్ శంకర్ పల్లి

SRI MANDA KRISHNA MADIGA
SRI MANDA KRISHNA

నవంబర్ 4:(డైలీ రిపోర్ట్): ఈరోజు శంకర్ పల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బండ్లగూడెం శ్రీనివాస్ మాట్లాడుతూ మాదిగల మహాసభ తుక్కుగూడలో జరుగుతున్న సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ల ప్రక్రియ పై తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై ప్రభుత్వం పై మరో పోరాటానికి సిద్ధం కావాలని ప్రభుత్వం మెడలు వంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయించడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఇందులో భాగంగా మాదిగ మరియు ఉపకులాల విద్యార్థి నిరుద్యోగులు యువకులు తప్పనిసరిగా హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయి - జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్.

పదోన్నతి స్టార్ చిహ్నాన్ని భుజాలపై అలంకరించిన జిల్లా ఎస్పీ.

హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ పదోన్నతి పొందిన మహమ్మద్ అబ్దుల్ రౌఫ్.

ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో: ఆదిలాబాద్ జిల్లా తాంసి పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తూ హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా పదోతాంసి పొందిన మహమ్మద్ అబ్దుల్ రౌఫ్ ఈరోజు ఉదయం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ గారిని మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందజేసి కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదోన్నతి పొందిన ఏఎస్ఐ గారికి పదోన్నతి చిహ్నాం స్టార్ ను భుజాలపై అలంకరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయని, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజలకు న్యాయం సేకరించే విధంగా ఉండాలని సూచించారు. సమస్యలు తెలుసుకున్న వెంటనే సంఘటనా స్థలాలకు చేరుకుని బాధితుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తూ ఉండాలని సూచించారు. నీతి నిజాయితీ గా విధులు నిర్వర్తించినప్పుడు పోలీసుల కీర్తి ప్రతిష్టలు సమాజంలో అధికమవుతాయని సూచించారు. పదోన్నతి పొందిన ఏఎస్ఐ పదోన్నతితోపాటు, బదిలీగా ఆదిలాబాద్ జిల్లా నుండి నిర్మల్ జిల్లాకు వెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీసీ దుర్గం శ్రీనివాస్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డైలీ రిపోర్ట్
మంగళవారం
5-11-2024

ఓపెన్ డిగ్రీ పరీక్ష అంటే ఇంత ఈజీనా..?

ఉన్నోళ్లకు ఒక న్యాయం.. గరీబోళ్లకు మరో న్యాయం..

- మానసిక విద్యార్థికి స్క్రయిబ్ అవసరం..
- దానికి ముందు యూనివర్సిటీ బోర్డు అనుమతి అవసరం..
- డిగ్రీ విద్యార్థికి ఇంటర్ విద్యార్థిని అనుమతిస్తూ బోర్డు ఉత్తర్వులు జారీ చేస్తుంది .. ఆ ఉత్తర్వులు ఎక్కడ.?
- యూనివర్సిటీ నిబంధనలు తుంగలో తొక్కిన జోగిపేట ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్.. అధ్యాపక బృందం..
- వివరణ కోరితే పొంతన లేని సమాధానాలు..
- ఫిజికల్ విద్యార్థికి ప్రిన్సిపాల్ కి ఉన్న అత్యంత సన్నిహిత సంబంధం ఏమిటి.?

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం సెకండ్ సెమిస్టర్ పరీక్షలు అక్టోబర్ 28న ప్రారంభమయ్యాయి. నవంబర్ 4వ తేదీ సోమవారంతో పరీక్షలు ముగిశాయి. సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ డిగ్రీ, పిజీ కళాశాల సెంటర్లలో ఈ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల్లో 7160మంది విద్యార్థులు ఉన్నారు. వారం పాటు జరిగిన ఈ పరీక్షలో మొత్తంగా హాజరు అయిన విద్యార్థులు 6509 ,కాగా గైర్హాజరు 651 మంది విద్యార్థులు కాగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. మాస్ కాపీయింగ్ కు జరగకుండా గట్టి బందోబస్తు మధ్య ఈ పరీక్షలు సాఫీగా కొనసాగినట్లు సోమవారం కళాశాల ప్రిన్సిపల్,చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.రమేష్ విలేకరుల ముందు వెల్లడించారు.



180 - N.M. Govt. Degree College, Jogipet
:Human Society and Development(GE)
ME: 202 - :Human society and Development
SEMESTER: 2
ME: 29-10-2024 : 02:00:PM-03:30:PM

	Hall Ticket Number	Sticker Sl.No.	Answer Book No.	Signature	Record Attendence for Absent and Malpractice Only	
	1802306069	2489801	4581351	vinod	○ Malpractice	○ Absent
2	1802306174	2489802	4581321	Shashank	○ Malpractice	○ Absent
3	1802306260	2489803	4581324		○ Malpractice	○ Absent
4	1802306299	2489804	4581325	V. Shirisha	○ Malpractice	○ Absent
5	1802306367	2489805	4581350	Anil	○ Malpractice	○ Absent
6	[illegible]	2489806	4581352	N. Akshay	○ Malpractice	○ Absent
7	[illegible]	2489807	4581320	G.	○ Malpractice	○ Absent
8	[illegible]	2489808	4581322		○ Malpractice	○ Absent
9	[illegible]	2489809	4581323		○ Malpractice	○ Absent
	[illegible]	2489810	4581343	G. Rathnakar	○ Malpractice	○ Absent
	[illegible]	2489811	4581342	P. Raghu	○ Malpractice	○ Absent
12	1802330907	2489812	4581329	P. Swetha	○ Malpractice	○ Absent
13	1802330908	2489813	4581327		○ Malpractice	○ Absent
14	1802330912	2489814	4581328		○ Malpractice	○ Absent
15	1802330913	2489815	4581355		○ Malpractice	○ Absent
16	1802330914	2489816	4581326		○ Malpractice	○ Absent
17	1802330915	2489817	4581363		○ Malpractice	○ Absent
18	1802330917	2489818	4581341		○ Malpractice	○ Absent
19	1802330918	2489819	4581349	M.	○ Malpractice	○ Absent
20	1802330919	2489820	4581330	ch. Pooja	○ Malpractice	○ Absent
21	1802330921	2489821	4581345		○ Malpractice	○ Absent
22	1802330922	2489822	4581331	P. Poorna Sri	○ Malpractice	○ Absent
23	1802330923	2489823	4581347	M. Ganesh	○ Malpractice	○ Absent
24	1802330924	2489824	4581339		○ Malpractice	○ Absent
25	1802330925	2489825	4581348		○ Malpractice	○ Absent

Total no. of student in this sheet: 25
Total no. of Absent student in this sheet: Nill
Please darken the circle Absent or Malpractice again Hall ticket number, if any.
Total no. of Present student in this sheet: 25
Total no. of Malpractice cases in this sheet:

29/10/24
Signature of Invigilator
Signature of Exam Super

ONLINE CENTRE
COLOUR XEROX
STUDENT XEROX
SPIRAL BINDING
LAMINATION
PRINTOUTS
AUTO ELECTREION
STUDENT

Dr.B.R.AMBEDKAR OPEN UNIVERSITY
డా॥ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
LERNERS SUPPORT CENTRE-180. అభ్యాసకుల సహాయ కేంద్రం-180
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జోగిపేట, సంగారెడ్డి జిల్లా.

ఓపెన్ పరీక్షల్లో.. ఇంత ఓపెనా..?

జోగుపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి సంవత్సర విద్యార్థులకు సెకండ్ సెమిస్టర్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలో చూడలేని.. వినలేని వింత ఘటనలు ఎన్నో చోటు చేసుకున్నాయి. అయినా కూడా ప్రిన్సిపాల్ మాత్రం అంతా సాఫీగా జరిగిందనడం విడ్డూరంగా ఉంది.! పూర్తి వివరాల్లోకి వెళితే అక్టోబర్ 28వ తేదీన ప్రారంభమైన ఈ పరీక్షల్లో గోల్మాల్ లీడర్లు జరుగుతున్నాయని ఆరోపణలు పెద్ద ఎత్తున గుప్పమన్నాయి. మానసిక విద్యార్థి తో పాటు, ఒక ప్రభుత్వ ఉద్యోగి తాను కాకుండా వేరే వ్యక్తి చే వారికి కేటాయించిన హాలులో కాకుండా ప్రత్యేక గదుల్లో కూర్చోబెట్టి.. అసలు హాల్లో గైర్హాజరు అయినట్లు తాత్కాలిక రిపోర్టు క్రియేట్ చేసి అతిథి మర్యాదలతో వారికి పరీక్షలు రాయిస్తున్నారని ఆరోపణలు తీవ్రస్థాయిలో వచ్చాయి. దీంతో 29వ తేదీన పాత్రికేయ మిత్రబృందం సెంటర్ వద్దకు వెళ్లి పరిశీలించగా.. రెడ్ హ్యాండెడ్ గా మానసిక విద్యార్థికి కేటాయించిన హాలులో కాకుండా ప్రత్యేక గదిలో డిగ్రీ అమ్మాయితో పరీక్ష రాస్తు దొరికిపోవడంతో.. ప్రిన్సిపాల్ కోఆర్డినేటర్ లకి చెమటలు పట్టాయి. ప్రభుత్వ ఉద్యోగి హాల్ 29వ నెంబర్ అయితే కెమిస్ట్రీ ల్యాబ్ లో తాళం వేసి రాయించడం గమనార్హం..! మానసిక విద్యార్థి హాల్ నెంబర్ %జ%1 అయితే ప్రిన్సిపల్ ఎదురుగా ఉన్న నాన్ టీచింగ్ రూమ్ లో బుక్లు పెట్టి రాయిస్తూ అడ్డంగా ప్రభుత్వ ఉద్యోగి బదులుగా రాస్తున్న వేరే వ్యక్తిని ఆగ మేఘాల మీద తప్పించేశారు. ఈ వైనం అంత ప్రిన్సిపాల్ గది ముందున్న సీసీ కెమెరా ఫుటేజ్ చూస్తే అంతా బయటపడుతుంది.ఫిజికల్, మానసిక విద్యార్థులకు యూనివర్సిటీ బోర్డు నుండి ఆ విద్యార్థికి స్క్రైబ్ కేటాయించేందుకు ప్రోసింగ్ ఆర్డర్ కాపీ ఇవ్వాలి.. ఆ కాపీ ఇక్కడ ఎక్కడ కనిపించలేదు. కానీ ఇక్కడ ప్రిన్సిపాల్ ఏ ధైర్యమో..ఎవరి అండదండలో తెలీదు కానీ.. ఏకంగా యూనివర్సిటీ నిబంధన తుంగల తొక్కి రెగ్యులర్ డిగ్రీ అమ్మాయితో పరీక్షలు రాయిస్తూ కెమెరాలకు చిక్కారు.. కాక పరీక్ష రాస్తున్న మానసిక విద్యార్థికి నిబంధనల ప్రకారం ఇంటర్ విద్యార్థి స్క్రైబ్ అయి ఉండాలి. ఆ విద్యార్థి యొక్క కళాశాల నుండి ధృవపత్రాలను జతచేస్తూ ఓపెన్ డిగ్రీ కోఆర్డినేటర్ కాలేజీ లెటర్ తో స్క్రయిబ్ అనుమతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ కి ఆ పత్రాలను పంపాలి. అలా పంపితే ఆ విద్యార్థికి యూనివర్సిటీ ద్వారా ప్రొసీడింగ్ ఉత్తర్వు కాపీ వస్తుంది. అది వచ్చాక స్క్రబ్ ఇంటర్ విద్యార్థికి సంబంధించి బోనఫైడ్, ఆధార్ కార్డ్, కాలేజీ ఐడి కార్డ్, జిరాక్స్ పత్రాలను తీసుకొని ఆ విద్యార్థికి స్క్రైబర్గా ఐడి కార్డు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఆ రూల్స్.. ఇక్కడ ఎక్కడ కనిపించలేదు. ప్రిన్సిపాల్ మాత్రం అలాంటివి ఏమీ ఉండవు. పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ ఫిజికల్ మెడికల్ సర్టిఫికెట్ ఉంటే అబ్జర్వర్ ఆదేశానుసారం డిగ్రీ విద్యార్థులు పరీక్ష రాయచని చెప్పడం వింతగా ఉంది..!హైదరాబాద్ నుండి ఫిజికల్ హ్యాండ్ క్యాప్ విద్యార్థి శశాంక్ అడ్మిషన్ జోగిపేట ఓపెన్ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొందారు.మొదటి సంవత్సరం కూడా ఎలాంటి అనుమతులు లేకుండా పరీక్షలు రాసినట్లు ప్రిన్సిపల్ రమేష్ చెప్పకనే చెప్పారు.! ఆ మాటలు విన్న పాత్రికేయ బృందం యూనివర్సిటీ బోర్డు నుండి మాట్లాడించండి అని అడగగా.. పర్మిషన్ కి ఇప్పుడు పెడతామని చెప్పి మెల్లగా జారుకున్నారు. దాంతో ఆగకుండా.. వార్త ఆపేందుకు ఎన్నో శతవిధాల ప్రయత్నాలు అధ్యాపక బృందాల ద్వారా చేయించారు. 29వ తేదీన మానసిక విద్యార్థికి బోర్డు అనుమతి లేకుండానే రెగ్యులర్ డిగ్రీ మహిళా విద్యార్థిని పరీక్ష రాసింది. ఈ విద్యార్థికి యూనివర్సిటీ ఇచ్చిన ఆర్డర్ కాపీ ఉందా అని ప్రశ్నించగా.. ఆ విద్యార్థిని ఉంది అని మెడికల్ డాక్టర్లు మంజూరు చేసిన మెడికల్ సర్టిఫికేట్ చూపించింది. ఇది కాదు.. డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పొందవలసిన ప్రోసింగ్ ఆర్డర్ కాపీ ఉందా.. అని అడగగా నాకేమీ తెలియదు.. మా ప్రిన్సిపాల్ రమేష్ సార్ ఆ విద్యార్థికి పరీక్ష రాయమంటేనే రాస్తున్నానని ఆ విద్యార్థి చెప్పడం జరిగింది.



Government of Telangana
CERTIFICATE FOR PERSON WITH DISABILITY
ued under the authority vide G.O.Ms.No.31, WD CW & DW Dept.Dated 01.12.2009)
ard: District Hospital, Malkajgiri, Medchal
erson with Disability: 161900042210100001
sue: 19/09/2023
certified that Shri NAGULA SHASHANK, S/o NAGULA SHANKARAIAH, Male, age 20 resident of H.No # 6-104/1/10and11, Jeedimetla Habitation, Jeedimetla Village, lapur(Ghmc) Mandal, Medchal District, is suffering from Permanent disability of the ng category:-
e disabilities.
al(Locomotor/Orthopaedic) Disability 50%
ability is in relation to his : Bilateral Lower Limb Impaired reach
pe of disability :Muscular Weakness
Retardation 50%
(Fifty Six)
f Disability : METABOLIC DISORDER
essment of this case is not recommended
age of disability in his case is 72% (Seventy Two percent).
cation Marks of Person with Disability:-
A MOLE ON THE STOMACH.
A MOLE ON THE FINGER.

Shashank
Signature/Thumb impression of Person with Disability

ra Krishna
MS (ORTHO)
62915

Signature
Dr G B Rajendra Prasad
Designation: CS RMO
Regn.No 37455

Signature
Dr V Kotya Naik
Designation: Medical Superintendent
Regn.No 35269

ot valid for Medico-Legal cases.
Print Date: 29-Sep-2023 09:37

నవంబర్ 2 న యూనివర్సిటీకి ఫిర్యాదు

ఈనెల రెండవ తేదీన మధ్యాహ్నం ఒకటి గంటల ఐదు నిమిషాలకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డైరెక్టర్ కి పాత్రికేయ మిత్రులు చరవాణిలో జోగిపేటలో జరుగుతున్న ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలో గోల్మాల్ లీలలు ఎన్నో ఉన్నాయని వివరించగా.. వెంటనే స్పందించి సానుకూలంగా స్పందించిన అధికారి హాల్ టికెట్ నెంబర్లు తీసుకున్నారు. దీనిపై పూర్తి విచారణ జరిపి తగు చర్యలు తీసుకునేలా చూస్తానని అక్కడి ఎగ్జామ్ కోఆర్డినేటర్ అబ్జర్వర్ కి మాట్లాడుతానని హామీ ఇచ్చారు. దీంతో వెంటనే ఇక్కడి అబ్జర్వర్ కి ఫోన్ చేసి గట్టిగా నిలదీసి మూడవ తేదీన ప్రత్యేకంగా ఫ్లయింగ్ స్క్వాడ్లతో కూడిన ప్రత్యేక బృందాలను జోగిపేట కళాశాల సెంటర్లకు పంపించడం జరిగినట్లు కళాశాల చీఫ్ సూపర్డెంట్ ప్రిన్సిపాల్ రమేష్, కోఆర్డినేటర్ పండరి, అబ్జర్వర్ అంజాగౌడ్ లు నంబర్ 4వ తేదీన వివరణ కోసం వెళ్లగా ఈ విషయం బహిర్గతమైంది. ఈనెల నవంబర్ ఒకటవ తేదీ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికార ప్రత్యేక బృందాలు వస్తున్నాయట.. అనే మాట.. ఆ నోట ఈ నోట పుకార్లు.. షికార్లు కావడంతో ఇక్కడి సెంటర్లలో సిఎస్, కోఆర్డినేటర్, సిబ్బంది భయంతో వారికి కేటాయించిన హాల్లో పరీక్షలు నిర్వహించిన చూడాలని ప్రిన్సిపాల్ రమేష్ సూచించినట్లు నమ్మదగిన సమాచారం..? చివరి పరీక్ష 4వ తేదీన పాతికేయ బృందం వెళ్లి కళాశాలలో వారం రోజులపాటు జరిగిన పరీక్షల హాజరు ,గైర్హాజరు మొత్తం విద్యార్థుల సంఖ్య వివరాలు అడగడం జరిగింది. అనంతరం పరీక్ష సెంటర్లోని వివిధ గదుల్లో అబ్జర్వర్ ఆధ్వర్యంలో విలేకరులు ప్రవేశించడంతో 31 వ నెంబర్ పరీక్ష హాల్లో ఫిజికల్ విద్యార్థి శశాంక్ కనిపించాడు.. పక్కన చూస్తే 29 రాసిన అమ్మాయి లేదు.. మరొక విద్యార్థి తన పరీక్ష రాస్తూ కనిపించడంతో అబ్జర్వ్ సైతం అవాక్కయ్యారు. వెంటనే ఆయన ప్రశ్నించగా తమ దగ్గరున్న ఆధారాలు చూపించాలని కోరగా నా వద్ద ఎలాంటి ఆధారాలు లేవని ఆ విద్యార్థి చెప్పడం జరిగింది. అనుమతి లెటర్ ఎక్కడ.. ఇది మెడికల్ సర్టిఫికెట్ ఇది పర్మిషన్ లెటర్ కాదు అని నిలదీయగా.. ఆ విద్యార్థి పర్మిషన్ లెటర్ ప్రిన్సిపల్ వద్ద ఉందని బట్టబయలు చేశాడు. %దీూ% -01 హాల్లో పరీక్షించగా ప్రభుత్వ ఉద్యోగి పరీక్ష రాస్తూ నాలుగో తేదీన కెమెరాకి చిక్కాడు. వీరి వింత చేష్టలతో అబ్జర్వర్ కండ్లు దిమ్మతిరిగాయి.

మాస్ కాఫింగు నో.. వారి వారి హాల్లోనే పరీక్షలు ప్రశాంతం

డాక్టర్ ప్రిన్సిపాల్-చీఫ్ సూపరింటెండెంట్ పి. రమేష్

సంగారెడ్డి బ్యూరో నవంబర్ 03(డైలీ రిపోర్ట్): వారం రోజులపాటు జరిగిన పరీక్షల విధివిధానాలపై కళాశాల ప్రిన్సిపల్ ఓపెన్ పెర్కుల చీఫ్ సూపర్డెంట్ రమేష్ ని వివరణ కోరగా.. మా సెంటర్లలో ఇలాంటి మాస్ కాపీగ్ జరగలేదు. కేసులు నాకు కూడా నమోదు కాలేదన్నారు. ఈ విషయం అనంతరం ప్రత్యేక గదుల్లో ఫిజికల్ హ్యాండ్ క్యాపుడు విద్యార్థిని తోపాటు, ప్రభుత్వ ఉద్యోగి కి సంబంధించిన హాలులో కాకుండా ప్రత్యేక గదుల్లో బుక్స్ పెట్టి రాయించడం ఏమిటని అడగగా.. అవన్నీ అవాస్తవం అలా జరగలేదు అని చెప్పుకొచ్చారు. 29వ తేదీన ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ విద్యార్థికి అమ్మాయి పరిచే రాసింది.. నాలుగు తేదీన చూసినట్లయితే ఆ అబ్బాయికి మరొక అబ్బాయి పరిచే రాశారు దీనికి మీరు అనుమతిచ్చారా అని అడగగా.. అవునండి డిగ్రీలో ఆ సబ్జెక్టుకు సంబంధించిన వ్యక్తి కాకుండా వేరే వ్యక్తితో పరీక్ష రాయించడం జరుగుతుందని యూనివర్సిటీ నిబంధనలను తుంగలో తొక్కి చెప్పకనే చెప్పారు. దీనికి సంబంధించి రోజుకు ఒక విద్యార్థి ఫిజికల్ హ్యాండ్ క్యాప్డ్ విద్యార్థికి పరీక్ష రాయచ అని నిలదీస్తే మౌనమే నిదర్శనంగా కనిపించింది.!

Dr. P. RAMESH
PRINCIPAL M.Sc, B.Ed,Ph.D

ఉన్నోళ్లకు ఒక న్యాయం.. గరీబ్ విద్యార్థులకు మరో న్యాయమా.?

బిఎస్పి విద్యార్థి విభాగ నాయకుడు బుచ్చయ్య

ఇటీవల వారం రోజులపాటు జోగిపేట పట్టణంలో జరిగిన ఓపెన్ డిగ్రీ అంబేద్కర్ మొదటి సంవత్సరం సెకండ్ సెమిస్టర్ పరీక్షల్లో ఎన్నో అవకతవకలు గోల్మాల్ లీలలు జరిగాయి. ఉన్నోళ్లకు ప్రత్యేక గదులు.. పేద విద్యార్థులకు.! ఇది ఎక్కడి న్యాయం అంటూ ఆయన మండిపడ్డారు. దీనిపై డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు పూర్తి విచారణ జరపాల్సిన అవసరం ఉంది. పూర్తి విచారణ జరిపితే దొంగలు ఎవరో ..? దొరలెవరో.. బట్టబయలయ్యే అవకాశాలు ఉన్నాయి..! మరి యూనివర్సిటీ అధికారులు ఇలాంటి చర్యలు తీసుకుంటారు.. ఎందుకంటే ఇక్కడ మరిన్ని పరీక్షలు జరగాల్సిన సమయం ఆసనం అవుతుంది. దీనిపై పూర్తి విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకొని.. పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఫిజికల్ హ్యాండ్ క్యాపుడు విద్యార్థికి మొదటి సంవత్సరం ఫస్ట్ సెమిస్టర్ పరీక్షల్లో యూనివర్సిటీ అనుమతి పత్రం లేకుండా పరీక్షలు రాశాడు దీనిని కూడా పరిగణలోకి తీసుకొని వాటిని అన్నింటిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వీరి వెనుక ఎవరు ఉన్న.. ఏ షాడో ఉన్న వదిలిపెట్టే ప్రసక్తి ఉండోద్దన్నారు. ఒకవేళ అలా చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమన్నారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar
HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707